# నటీనటులు

★

| | | |
|---|---|---|
| నాగయ్య | .... | రామనాథ్ |
| నారాయణరావు | .... | మధు |
| యస్. టి. రామారావు | .... | పోలీస్ యినస్పెక్టర్ |
| రేలంగి వెంకట్రామయ్య | .... | పోలీస్ కాన్‌స్టేబిల్ నెం. 144 |
| వంగర వెంకటసుబ్బయ్య | .... | నందయ్య |
| రామనాధశాస్త్రి | .... | బార్—ఎట్—లా |
| రామమూర్తి | .... | రాముడు |
| మాస్టర్ విజయశంకర్ | .... | నెహ్రూ |
| కృష్ణవేణి | .... | శోభ |
| కాంచన్ | .... | జానకి |
| హేమలత | .... | యశోద |
| లక్ష్మీకాంత | .... | నర్సి |
| బాలసరస్వతి | .... | శోభ స్నేహితురాలు |

తదితరులు

మీర్జాపురం రాజా వారి
ఆదరాభిమానాలతో తయారైన చిత్రం

24·11·1949

# మనదేశం

★

## కథాసంగ్రహం

అగ్రహారంలో రామనాథం అనే సంపన్న గృహస్థు మతిమంతుడు. భార్య జానకి. కొడుకు నెహ్రూ.

రామనాథం సవతితల్లి యశోద. ఆమెకొడుకు మధు. కాని, సవతి అరిమరికలులేని తల్లి యశోద—యింటికి పెద్దరికం ఆమెదే.

మధు, రాజకీయాలలో పాల్గొనడం యశోదకు యిష్టంలేదు. తల్లికి కొడుకుకూ యీ విషయంలో రగడ జరుగుతూనే ఉంటుంది. కాని, వదిన జానకి మధును బుజ్జగిస్తూ బుద్ధులు చెబుతూ ఉంటుంది.

చుట్టపు చూపుగా జానకి పినతండ్రి బారిష్టరు, ఆయన కుమార్తె శోభ అగ్రహారం వస్తారు. శోభకు కాంగ్రెస్ మత మంటే వెక్కిరింపు. మధుతో యీ సందర్భంలో ఆవిడ ఘర్షణ పడుతుంది.

ఆచారవంతుల యింట్లో—తన తండ్రిని అంటరాని వాడికి మల్లే చూశారనీ—సావడిలో భోజనం పెట్టారనీ-శోభ అలిగింది, తండ్రితోకూడా వెంటనే పట్నం ప్రయాణమౌతుంది. రామనాథంకూడా బయలుదేరుతాడు. అంతా మద్రాసులో రామనాథం అతిధులు. ఆయింట నందయ్య నరిసి అనువైన పరిచారకులు. నందయ్యకూ నరిసికీ తాతా మనుమరాలి వరుస; సరాగం.

రామనాథం పరమ ఛాందసుడు కాదని తెలుసుకొని శోభ తన తప్పు దిద్దుకుంటుంది.

మధు, నెహ్రూలతో యశోదకూడా పట్నం చేరుకుంటుంది — శోభ విషాదకరంగా అలిగి వెళ్లింది కదా అనే కించతో, అందరూ కలిసి యిష్టాగోష్ఠిగా ఉంటారు. శోభా మధు సూదనుల పరస్పరానురాగం సూచనగా వ్యక్తమౌతుంది వారిమాటల ధోరణిలో.

కాంగ్రెస్ సమావేశానికి మధు అధ్యక్షత వహిస్తాడు. పోలీసులు చెల్లాచెదరు చేస్తారు ఆసమావేశాన్ని. మధుకు దెబ్బలుతగులుతాయి. ఆగస్టు విప్లవంలో ఆ దెబ్బలు తగిలిన స్థితిలోనే అతను బందీ అవుతాడు.

దేశ స్వాతంత్ర్యం కోసం యువకులుపడే కష్టాలను ప్రత్యక్షంగా చూడటంతో శోభకు కనువిప్పై—తానూరంగంలోకి దుముకుతుంది. తెగువగా సాహసాలు చేస్తుంది. పోలీసులకు అలవిగాకండా మెలుగుతుంది. రామనాధంగారి కుటుంబం తిరిగి అగ్రహారం చేరుకుంటుంది. పోలీసులు శోభ కోసం రామనాధంయిల్లు సోదా చేసి రామనాధాన్ని విద్రోహి అని అరెస్టు చేస్తారు. బిడ్డపాటు చూడటంతోనే యశోదకూ ఆవేశంవచ్చి తాను అరెస్టు అవుతుంది.

పోలీసు అత్యాచారాలు, లంచగొండితనం పెరిగిపోతాయి. ఆస్తులన్నీ వేలాలై పోతాయి. నెహ్రూవంటి పసిపాపలు కూడా పోలీసు లాఠీలకు గురి అవుతారు.

జానకి ఎంతనిబ్బరంఉన్న యిల్లాలైనా–ఈయాతనతో ఆవిడ చివికిపోతుంది. రామనాధం యశోదా విడుదలై వచ్చేసరికి జానకి అపాయ స్థితిలో ఉంటుంది. మధు వదినను చూచి పోదామని పెరోలుమీద వచ్చి, విడిచిపోలేక, గడువు మీరిన నేరానికి అరెస్టు అవుతాడు. పోలీసులు మధును బలాత్కారంగా లాక్కొని పోయే తరుణంలో జానకి కన్ను మూస్తుంది. యశోద నిర్వేదంతో తీర్థ యాత్రలకు వెళ్లిపోతుంది.

కాంగ్రెస్ అధికార స్వీకారం—రాజకీయాల్లో మార్పు—డిటెన్యూల విడుదల—మధు ఉన్మత్తుడై తిరిగి యింటికిరావటం జరుగుతాయి. ముసురు పట్టిన వేళల్లో మధు ఉన్మత్తతకు పట్టపగ్గా లుండవు.

శోభకూడా తిరిగి వస్తుంది – మధుని స్వస్థుణ్ణి చేయడానికి. రామనాధం శోభా శాయశక్తులా మధుకు స్వస్థతచేకూర్చడానికి యత్నిస్తారు. కాని ప్రయోజనం కనబడదు.

భారత స్వాతంత్ర్యదినం సమీపిస్తుండగా, యశోద మరలివచ్చి, తన కొడుకు దుస్థితికి మతిపోయి, రామనాధాన్ని నిందిస్తుంది. రామనాధం మారు మాటాడక, బిడ్డను చంకను వేసుకొని గృహత్యాగం చేస్తాడు.

ఇంతలో మళ్లీ ముసురుపట్టి తుపానురాగా, మధుస్థితి జ్ఞప్తికి తెచ్చుకొని, రామనాధం యింటికి పరుగుతీస్తాడు. మతితప్పి మేడమీదనుంచి క్రిందికి పడిపోయే మధును ఆయన రక్షించు కుంటాడు.

ఆ పాటుతో మధుకు మళ్లీ వ్యక్తత వస్తుంది. అతను కోలుకుంటాడు. స్వాతంత్ర్య దినోత్సవంలో ఆ కుటుంబం ఆనందంగా పాల్గొంటుంది.

జై హింద్!



# పాటలు

ఘంటసాల బలరాం ★

బృందగీతి 1

జయజననీ పరమపావనీ యజయ భారతజననీ।
శీత శైలమణి శృంగకిరటా – సింహళ జాంబూనదపీఠా।
వింధ్య మహీధర మహామేఖలా
విమల కాశ్మీర కస్తూరిరేఖా ॥జయజననీ॥
గంగా సింధూ మహానదీ
గౌతమి కృష్ణా కావేరీ
జీవసార పరిపోషిత కోమల
సస్యవిశాలా శ్యామలా– ॥జయజననీ॥

బృందగీతి ఘంటసాల బలరాం

ఓహో। భారతయువకా
భారతయువకా। కదలిరా
నవయుగ భారత విధాయ ॥భారతయువకా॥
గాంధి జవహరు పటేలజాదూ
మహారధులు మననేతలురా॥ ॥భారతయువకా॥
విజాతీయ పరిపాలన చెల్లదిక
బజాయించరా ఢంకా
ఢిల్లీలో లాల్ ఖిల్లా పైగా
ఎగురవేయి నీ జెండా॥ ॥భారతయువకా॥
హిందూ ముస్లిం సిఖ్ఖు పారసీ
క్రైస్తవు లేక గణనా
మనదీ దేశం మన దేశమ్మని
చాటించుమురా దేశ దేశముల॥ ॥భారతయువకా॥

శోభ : మధు : యుగళగీతి 3 ఎమ్.ఎస్.రామారావు
కృష్ణవేణి

మధు :

చెలోచెలో రాజా చెలోచెలో రాజా।
ఎరుగని దారసాని
చెలోచెలో రాజా
యెరిగి తరటు పోవోయి
పైగాలికే, తూగాడుచూ
చెలోచెలో రాజా చెలోచెలో రాజా।

శోభ :

తెలుసు మాకును సూటిపోటీ
కలవు మాకీ పాటీ
విడువుము, ఏదీ తమ బడాయి
చెలోచెలో రాజా చెలోచెలో రాజా

మధు :

సాగెనోయీ
సాగెనోయీ మరో లడాయీ।
గెల్చుకో పంచెము
జాబిలిలో కన్నె లేడితో
పైమాటగా వయ్యారిగా ॥చెలో॥

శోభ :

నిలుపుము వేగము

మధు :

తెలిసెనా ఫలితము
నీ కోపమూ, నా లోపమూ

శోభ :

నా లోపమే యీ పైనమూ
చెలోచెలోరాజా చెలోచెలోరాజా।



మధు :

చెలోచెలోరాజా చెలోచెలోరాజా।

శో భ : కృష్ణవేణి 4

బావను మెప్పించాలీ
తనదే తప్పని ఒప్పించాలీ ॥బావను॥
పల్లెటూరి బావకు, బస్తీ
పిల్ల తడాఖా చూపించాలీ
తీరు తీరు పాకాలూ
జపాల బావ తినగానే
కను తెరచీ
మది విడచీ
మనసు మార్చుకోవాలీ ॥బావను॥
ట్రిక్కు తెలిసి మా బావ
ముక్కుమీద ట్రేవెయ్యాలి.
కాయక్కాయ — చెల్లంటూ
ఫక్కున నే నవ్వాలి ॥బావను॥

వర్ని : పోలీసు : యుగళ గీతి 5 యుగళగీతి

పోలీసు :

ఘంటసాల జిక్కి

కళ్ళు నిన్ను చూచినానే పిల్లా!
ఒళ్లు జల్లుమన్నదే పిల్లా!
మరి కళ్ళు మూయగానే నీ కలలే!
గస్తీ తిరుగుతున్నా, కవాతులో వున్నా
ఠాణాలో కూర్చున్నా నీపిలుపే నీ తలపే
కల్లగాదు అమ్మతోడు ॥కళ్ళు॥



వర్ని :

జాలిలేని మనసుమీది అమ్మయ్యో!
అయ్యో బాబయ్యో!
పోలీసుతో పొందు లాఠీల విందు
ఒద్దులే చాలు ఒద్దులే
పోవయ్యా! పోలీసు మామయ్యా!
సాగిపోవయ్యా! పోలీసు మావయ్యా!

పోలీసు :

పోలీసు వాడైతె మనిసి కాడా!
మనసు లేదా "ఊ" అను
"ఊఁ" అంటే యీలేసి పూలల్లో పూజిస్తా
కల్లగాదు అమ్మతోడు
కళ్ళు మూయగానే నీ కలలే.



వర్ని :

పాపం — ఇంతేనా
అందుకయితె నందయ్య మావఁలేడా!
గారాలు చేస్తాడు గారెలొండి పెడతాడు.
నేనంటె పడిచచ్చి నెత్తి నెట్టుకుంటాడు.
నీ పొందు నాకేల పోవయా! నాకు
పోలీసు పోరేల — పో — పో॥

శోభ : మధు : యుగళగీతి 6 ఎమ్.ఎస్.రామారావు కృష్ణవేణి

మధు :

ఏమిటో సంబంధం
ఎందుకో యీ అనుబంధం
నీలాకాశపు చందమామకూ
భూలోకపు చెంగలువ భామకూ ॥ఏమిటో॥

శోభ :

వీచీ వీచని పిల్లగాలికి
పూచి పూయని పూలబాలకూ
ఎందుకో — అనుబంధం — "అందుకే"
అదే యీ సంబంధం



మధు :

అందీ అందని మెరుపు కన్నెకూ
చిందులు వేసే నెమలి గున్నకూ
వావివరుస లేమో—

శోభ :

ఔతారేమో బావా మరదలు

మధు :

ఐతే—ఏమా అనుబంధం?

శోభ :

అణువు అణువులో అనగే పెనగే
అమరానంద ప్రబంధం
యుగ యుగాలకూ జగ జగాలకూ
వెగటు వేయని తీయని బంధం ॥ఏ॥

మధు &
శోభ :

యుగ యుగాలకూ జగ జగాలకూ
వెగటు వేయని తీయని బంధం॥

మధు :

ఏమిటో సంబంధం

శోభ :

ఎందుకో అనుబంధం.

బృందగీతి 7

వెడలిపో. వెడలిపో
తెల్లదొరా మా దేశపు
యెల్లదాటి వెడలిపో ॥వె॥
కల్ల తెలిసినారు ప్రజలు
చెల్లదింక నీ ఆటా ॥వె॥
కల్లబొల్లి కబురు లాడి
కావి వగలు కల్పించి
కొల్లగొట్టి మా దేశము
గుల్లచేసి తిన్నావిక ॥వె॥
ప్రజలె ప్రజల మేలుగోరి
పాలించే యుగమ్మిది
చోటులేదు మీ కిట
కడసారి మాటయిదే మూటగట్టి
వెడలిపో—వెడలిపో—

రామనాధం 8

నిర్వేద మేలా — కన్నీరదేలా
భారతజాతి కపూర్వ పర్వమో యీ వేళ॥
ఉరికి, తుపాకీల గురికి
ఎదజూపి ఎదిరించి, ఎదురు తెన్నులు గన్న
జాతి స్వతంత్రతా దివ్య సుముహూర్తాన
వెనుకంజ లేదు, మనది ముందడుగే॥
కడుపారగని, కన్నులందుంచుకొని, పెంచు
తల్లి మమకారాలు తలపలేదు—
కన్నీరుగా కరగి అల్లాడు యిల్లాలు
పిల్లపాపల జూచి నిలువబోరు—



తల్లి, ఇల్లాలు, పిల్లలు, సర్వసౌఖ్యాలు
దేశమే దేశమ్ము కోసమే
నేను దేశమ్ము కోసమే॥

రామనాథం 9 నాగయ్య

జడియకురా ధీరా - సాత్విక
రణ విజయము నీదేరా - జడియకురా ధీరా -
ఈ పరాజయము లన్నీ
రేపటి జయ ఘోషలురా
పరపీడన చెర వీడక
భారతజాతి నిదురపోదు ॥జడియకు॥
నమ్మిన చెలికాడు - నచ్చిన బంటు
మహ దేవ దేశాయి మారణమ్మైన
కలగెనా బాపుజీ కనులలో దీక్ష
చిరునవ్వు మాసెనా - వెనుకంజె వేసెనా?
బాపుజీ మార్గమే భరతజాతికి దాస్య
ముక్తి మార్గమ్మురా ॥చిరునవ్వు॥



సహధర్మచారిణి జగదేక పూజ్య
మాత కస్తూరిబా మాయమై చనిన
మరచెనా మాసెనా మనసులో ప్రతిన -
చిరునవ్వు మాసెనా - వెనుకంజె వేసెనా?
బాపుజీ మార్గమే - భరతజాతికి దాస్య
ముక్తి మార్గమ్మురా ॥భరత॥

నర్సి: జిక్కి 10

పంచదారవంటి ఫోలీ వెంకటసామి
నిన్ను నేను మరువలేనురా



వాలు గన్నులా మువ్వ వెంకటసామి
నిన్ను నేను మరువ లేనురా
నీకు వచ్చిందీ కోరమీసం
నాకు వచ్చిందీ దోర వయసు
ఇద్దరి మనసు ఒక్కటైతె
యెనక సింతలేనిబతుకె - యెంకటసామి
॥నిన్ను॥

కన్ను కన్ను కలిసిందోయ్ - నిన్ను నన్ను కలిసిందోయ్ -
ఈడనున్న నేనేడ నున్న నీ నీడ నేనోయ్ -
ఫోలీ వెంకటసామీ—
నావాడ వేనోయ్ ఫోలీ వెంకటసామి—
సందులేదు మనకు — సందమామ తోడు ॥నిన్ను॥

నర్సి: జిక్కి 11

మావా! సందయ మావా!
అందుకో — నన్నందుకో
నా అందాలే నీ కళ్ళకు
బందాలోయ్ - మావా!
చుక్కనోయ్ — నీ నొసటా చాదూ
చుక్కనోయ్ - నీ రొంటా చెక్కా-
ముక్కనోయ్ - ఇంకెవరికి నేను
చిక్కనోయ్ - మావా సందయ మావా
పలకమన్నా పలకనోయ్
పంచదార చిలకనోయ్.
వెలిశానోయ్ - నీ కోసం
తెలుసుకో - ఎవరో తెలుసుకో -
సందయమావా—



శోభ : కృష్ణవేణి 12

ఇది వెరపో - మతి మరపో
ఏలనో – మనోవ్యధా॥
తెలివితేటలు మలగిపోయి
మూగవారి పోవగా
కతమేమో చెడు కలగా
బ్రతుకు గతే మారెనా ॥ఏలనో॥

రూపు వేరాయె - చూపుమారె
పలుకులేనే లేదే
గెలుపు నాసిరిచు మాజాతి
జయపతాక జారిపోవునా -
కదనసీమ కెదురుపోయి ॥ఏలనో॥

తలమోసీ కనిన మహా
ఫల మిదేనా - ఇదేనా -
ఇది వెరపో - మతి మరపో -
ఏలనో మనోవ్యధా -

బృందగీతి 13

జయహో జయహో
మహాత్మగాంధీ జయ విజయీభవ భారతధాత్రీ
జైబోలో. జైబోలో. బోలో. బోలో. జైబోలో.
స్వతంత్ర భారత నరనారీ ॥జైబోలో॥
పరాధీనతా బంధ విమోచన
మహాపర్వ మీ శుభదినమూ
అభంగ స్వేచ్ఛా రణాంగణములో
సాహసాని కిది ఫలమూ ॥జయ హో

స్వతంత్ర మానవ జాతులలో
మన మాటకు విలువా.
మనకొక జెండా, లభించె నేటికి
ఇక యేనాటికి, మనదే మనదే
మనదే మనదే మనదేశం ॥

బుల్ డ్యాన్సు 14

ఘంటసాల + గాయకుడు కృష్ణవేణి
ఎద్దుల

శోభ :

మాటమర్మమూ నేర్చినవారూ
మనసూ మమతాతీర్చేవారూ
పెద్దలుపిన్నలు నూత్తారంటా
ముద్దులు విద్దెలు సూపించూ
డూడూ–డూడూ–బసవన్నా

వచనం—

ముద్దులు సూపించేవ్‌గాని
ముందీ మాటసెప్పు–ఎక్కడ పట్టావ్ ఎద్దుని?

శోభ :

ఎద్దూ. గిద్దూ అనబోకు ఎఱ్ఱిమొగమా
కళ్లుబోతాయి–కాశీలో పట్టా మా నందీశ్వరుణ్ణి
కాలు దువ్వదూ—దువ్వించండే
నేలా వింగీ—చూడదూ
ఓయి–జంకూ గొంకూ లేనిరాజా
సవాలుచేస్తా కానుకో.
అదిసరేగాని–నీయెద్దుతారీఫేందో సెప్పుకోమరి—



నర్శి :

నా ఎద్దుకేంరా—పిందులోవట్టా
ఐతే—బలే బహద్దూరీ
కలుగు పఠాణీ—ఇదో
బిరుదునిషానీ—
అడుగే, లడాయిరా
గెలుచుట ఖరారురా—

శోభ :

ఏయ్! మాటలతోమన్నిస్తారా—మా
రాజులు—ఆటసూపించు.

పాట :

సుద్దున సత్తెం చూస్తారంటా
బిరుదునిషానీ ఇస్తారంటా
మూటలువిప్పి—మూపులపైన
కాశ్మీరుశాలువ—కప్పేరంటా
రా నందయ్యా—రానందయ్యా.
కిటకిట తానెతానె తందాన—తందనాన—
కిటకిట తానెతానె తందాన—తందనాన—
తోడునీడగా మీరు ఉండరన్నా—
వేరైతే మర్యాద ఉండదన్నా—
పొందుగా, కమావిందుగా—అవరాజోడుగా
అరెదిద్ది—అరెదిద్ది—దీద్దీ—దీద్దీ—॥





శోభ :

తానతందాన. తందానతానా—
దారులుగాచే రాజుసేనలు
దాసీలక్ష్మిని పసిగట్టారు.
పిలు పిలు పిలు మని దారులుగట్టి
పద పద పద మని రెక్కలుగట్టి
వరాసు వారితో బేటీనున్న
ప్రభువు లెదుటపెట్టి-తందానతాన.

వచనం :

అప్పుడు విజయరామరాజు దాసీలక్ష్మితో చినరంగారావు మేనమామ యింటికిదటిపోతున్నాదనిపోల్చి బొబ్బిలికూన పరారౌతుంది కావలిస్తే పరీక్ష చెయ్యమని దొరగారితో చెప్పాడు.

వంత:

బుస్సీగారు పరేసని ఏమన్నారయ్యా—

శోభ :

పళ్లు మిఠాయిలు బల్లనుంచెను వరాసుదొరగారూ—
పచ్చలబాకునుంచినారయా పళ్లకు పెడగను—
ముద్దులాడుచు వెలమవీరుని ముందుకు విడిచారు
తానతందాన—తానతందాన—

వంత :—

ఏడీ స్తే—
చరచర బల్లమీదికి పరుగుదీసినాడు
పచ్చల బాకే బొబ్బిలిబాబు పట్టిఎత్తినాడు—
వహ్వా భళి భళి భళి పౌరుషమ్మని
బాలుని పైకెత్తి....తందానతాన

వచనం :

అప్పుడు విజయరామరాజు నెలామందలించాడయ్యా—

వంత :

లేః పోని రోషాలకులోనై కానిపనులుచేసి-కక్షలుపెంచి దేశద్రోహాలై కపినిపీడరేల—మచ్చరాలతో మీలోమీరేరచ్చకెక్క-నేల-ఛీ చాలుచాలు మీసాహస ఖింకచాలు పొందనంగ— వెలవెలబోయి వెనుకకుమరలె విజయరామరాజు— వెంటనంటి నా భటులు చల్లగా వెడలిపోయినారు—

తందాన—తాన.

దంపుళ్ళపాట 16

కృష్ణవేణి

శోభ:

(కోడలు):

అత్తలేనికోడలు ఉత్తమరాలు ఓలమ్మా
కోడలులేని అత్తగుణవంతురాలు—

అత్త:

కోడలా - కోడలా - కొడుకు పెళ్లామా—
పచ్చిపాలమీద మీగడేదమ్మా—
ఆ—వేడిపాలలోన వెన్నయేదమ్మా

కోడలు :

అత్తమ్మనీ చేత అరక్షెకాని—ఓలమ్మా
పచ్చిపాలమీద మీగడుంటుంద—
ఆ—వేడిపాలలోన వెన్నవుంటుందా ?
కొరవిలో అత్తమ్మా ! ఏమ్మానికంటా వచ్చిందీ
పొమ్మానికాలంటూ పొడిచిందితేలు
ఆ ఎందుకిపోరని ఏడుస్తూ యామత్త ఓలమ్మా
మంచిదాని మల్లెమళ్లి పోయింది.

నవజీవన ప్రెస్, 13 వాల్ టాక్స్ రోడ్, మద్రాస్-3.